

వరుసగా మూడవ రోజు అసెంబ్లీలో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 15 నవంబర్ 2024


## వైభవంగా ముగిసిన జయంతి మహోత్సవం

బ్రహ్మంగారి మఠం నవంబర్ 14, ప్రభాతవార్త



జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 416వ జయంతి మహోత్సవములు ఆలయ పిట్ పర్సన్ శంకర్ బాలాజీ,మేనేజర్ ఈశ్వరయ్య చారి పర్యవేక్షణలో చివరి రోజు ఉదయం సుప్రభాత సేవలు వేద పారాయణం మొదలుకొని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి విశేష పూజలు సమస్త దేవత హోమములు,శాంతి హోమం, పూర్ణ హారతి మంగళ హారతి కార్యక్రమాలు రాత్రి ఇడమకంటి జనార్ధన చారి ధర్మపత్ని లక్ష్మీనాగ సుధా ఉభయ దాతలతో కలసి కార్తీక సహస్ర దీపారాధన కార్యక్రమాలు పూర్వపు మఠాధిపతుల కుమారులు వెంకటాద్రి స్వామి, వీరభద్రయ్య స్వామి, వీరంభట్లయ్య స్వామి,దత్తాత్రేయ స్వామి వారు సతీ సమేతంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది

# వర్రా రవీంద్రా,సజ్జల భార్గవ్ పై మరో కేసు నమోదు

### నందలూరు నుంచి పులివెందులకు కేసు బదలాయింపు... జిల్లాలో హడ లెత్తుతున్న వైసిపి వర్గీయులు... ఎంపీ పిఎ రాఘవ కోసం జల్లెడ పడుతున్న పోలీసులు

పులివెందుల, నవంబర్ 14 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వంలో అధికార ప్రభుత్వం అండదండలు చూసుకుని వైసీపీ సోషల్ మీడియాలో జనసేన తెదేపా నాయకులపై కులాలను రెచ్చగొట్టే విధంగా మహిళలపై అసభ్యకరంగా పోస్టింగులు పెట్టిన వారినీ రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు భరతం పడుతున్నారు. ఇప్పటికే పులివెందులలో సోషల్ మీడియా కన్వీనర్ వర్రా రవీంద్రారెడ్డి కులం పేరు దూషించి అసభ్యకర పోస్టింగులు తీసివేసేందుకు డబ్బులు డిమాండ్ చేసిన విషయంలో ఈ నెల 8 వ తేదీన పులివెందులలో వర్ర రవీంద్రారెడ్డి, సజ్జల భార్గవ్ రెడ్డి మరియు సిరిగిరెడ్డి అర్జున్ రెడ్డి తదితర సోషియల్ మీడియా వారి పైన కేసు నమోదు అయినది. సిద్ధవటం మండలం ఎస్ రాజంపేట చెందిన జనసేన పార్టీ మద్దతుదారుడు వా వెంకటాద్రి పిర్యాదు మేరకు వర రవీంద్రా రెడ్డి భార్గవ్ రెడ్డి అర్జున్ రెడ్డి లపై మరో కేసు నమోదయింది ఈ కేసును పులివెందులకు బదిలాయించారు. దీనితో ముందుకేసుకు దీని అటాచ్మెంట్ చేసి మరో కేసును నమోదు చేయడం జరిగింది. ఈ కేసు నందు వెంకటాద్రి వెంకటేశ్వర సూపర్ మార్కెట్ నడుపుకుంటూ జీవనం సాగిస్తూ జనసేన పార్టీలో కార్యకర్తగా పనిచేస్తు వున్నాడని 2023 సెప్టెంబర్ 17వ తేదీన వర్రా రవీంద్రారెడ్డి సజ్జల భార్గవ్ రెడ్డి సిరిగిరెడ్డి అర్జున్ రెడ్డి ల ప్రోత్బలంతో ఫేస్ బుక్ నందు పవన్ కళ్యాణ్ మీద వారి ఇంటిలో ఆడ ఆడపిల్లల మీద అసభ్యకరమైన పద జాలంతో పోస్టింగులు పెట్టడంతో వాటిని తొలగించమని అడిగినందుకు పులివెందులకు పిలిపించుకుని తొలగించము అని కులం పేరుతో దుశించి రెండు లక్షలు డబ్బులు కడితే పోస్టింగ్లు తీసివేస్తామని ఇవ్వకపోతే చంపేస్తామని బెదిరించాలని అప్పుడు అధికార ప్రభుత్వం వారిది కాబట్టి ఫిర్యాదు చేయలేదని కానీ ప్రస్తుతం ప్రభుత్వం మారినందున న్యాయం జరుగుతుందని ఇన్ని రోజులు మానసిక రుగ్మతతో ఇబ్బంది పడ్డానని అందుకే నేడు ఫిర్యాదు చేస్తున్నానని తన ఫిర్యాదు పత్రంలో తెలిపారు. దీనితో సంబంధిత పోలీస్ అధికారులు ఎస్సీ ఎస్టీ అప్రాసిటీ కేసు నమోదు చేసి ఇలాంటి కేసే పులివెందులలో నమోదవడంతో ఆ స్టేషన్ కు ఈ కేసును కూడా బదిలీ చేశారు.వర్రా రవీంద్రారెడ్డి, సజ్జల భార్గవరెడ్డి , సిరిగిరెడ్డి అర్జున్ రెడ్డి లు సోషల్ మీడియా ద్వారా మహిళల మీద నాయకులు మీద అసభ్యకరమైన పోస్టింగులు పెట్టి వేధించి వారి నుంచి డబ్బులు వసూలు చేస్తూ దందాలకు పాల్పడుతూ వచ్చారని ఇలాంటి వారు ఎంతోమంది బాధితులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నారని వారందరూ కూడా ఒక్కొక్కరు బయటకు వచ్చి నేడు వీరిపై కేసులు నమోదు చేస్తూ వస్తున్నారు. ఇలా రోజు రోజుకు కేసులు రావడంతో వైసిపి సోషల్ మీడియాలో పనిచేసిన వారందరితోపాటు వైసీపీ నాయకులకు కూడా ఎప్పుడు తమపై ఏ కేసులు పెడతరేమో అన్న భయంతో హడ లెత్తుతున్నారు.గత ప్రభుత్వంలో సోషల్ మీడియా ద్వారా కులాలను రెచ్చగొడుతూ పోస్టింగులు పెట్టడం మహిళలను వేధిస్తూ పోస్టింగులు పెట్టి వాటిని తొలగించేందుకు సోషల్ మీడియా అన్నదాన్ని అడ్డుపెట్టుకొని అధికార దాహంతో ఇష్టానుసారంగా వేధిస్తూ వారి నుంచి డబ్బులు వసూలు చేస్తూ ఒక ముఠాగా సజ్జల భార్గవ్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేశారని ఫిర్యాదుదారుడు తన పిర్యాదు నందు పేర్కొనడం జరిగింది.ఈ కేసులో దాదాపు 46 మంది పైన కేసు నమోదు కావడంతో జిల్లా వైసీపీ నాయకులు తమ పేరు ఉన్నాదేమో అనే భయంతో అజ్ఞాతం లోకి వెళ్ళారు. సోషల్ మీడియాలో విపరీతంగా అసభ్యకరంగా పోస్టింగులు పెట్టిన కొంతమంది ప్రస్తుతం క్షమాపణలు కోరుతున్న ఉపయోగం లేకుండా పోతోంది. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నాడు సోషల్ మీడియాలో యాక్టివ్ గా పని చేసిన వారందరిపై కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. వర్ర రవీంద్రారెడ్డి పోలీస్ విచారణలో ఎంపీపీఏ రాఘవరెడ్డి సూచనల మేరకే సోషియల్ మీడియా లో పోస్టింగులు పెట్టేవారమని తెలపడంతో పోలీస్ లు పిఎ రాఘవ రెడ్డి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసేందుకు ఇంటి చుట్టూ చుట్టి ముట్టిన విశయం తెలుసుకున్న రాఘవ రెడ్డి పోలీస్ లకు దొరకకుండా అజ్ఞాతంలోకి వెళ్ళాడు.రాఘవ ను అరెస్ట్ చేసేందుకు పోలీస్ శాఖ అధికారులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి జల్లెడ పడుతున్నారు. అయినప్పటికీ రాఘవ ను పట్టలేక పోతున్నారు.

# యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

: మామూళ్లు ఇచ్చి చెక్‌పోస్టులు దాటుతున్న యజమానులు

: 7 టిప్పర్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు

బద్వేలు ,నవంబర్14 (ప్రభాతవార్త):

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి ఉచిత ఇసుక పాలసీకి బద్వేలులో అక్రమ ఇసుక దందా ముఠా తూట్లు పొడుస్తోంది. సోమశిల నుంచి బద్వేలుకు అక్రమంగా రాత్రి సమయాలలో ఇసుకను సరఫరా చేస్తున్నారు. కేవలం ట్రాక్టర్ల ద్వారా ఇసుకను ఉచితంగా సరఫరా చేసుకోవాలని ప్రభుత్వం సూచనలు ఇస్తుంటేగత ప్రభుత్వంలాగే ఈసారి కూడా ఇసుకతో వ్యాపారం చేసేందుకు ఇసుకదందా ముఠా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగాగురువారం అర్ధరాత్రి 7 ఇసుక టిప్పర్లను సోమశిల నుంచి బద్వేలుకు రవాణా చేస్తుండగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.5 టిప్పర్లను చెక్‌పోస్టు వద్ద పట్టుకోగా 2 టిప్పర్లను పట్టణంలోని పోరుమామిళ్ల బైపాస్‌రోడ్డులో పట్టుకున్నారు. వారి వద్ద ఎలాంటి పత్రాలు లేకపోవడంతో టిప్పర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సోమశిల నుంచి అర్ధరాత్రి సమయంలోటిప్పర్ల ద్వారా బద్వేలుకు రవాణా చేస్తూ మధ్యలో ఉన్న చెక్‌పోస్టు వద్ద డబ్బులు ఇచ్చి పట్టణంలోకి వస్తున్నాయి. ఇది ప్రతిరోజూ జరుగుతున్న తంతే అయినప్పటికీ అనుకోకుండా గురువారం రాత్రి పోలీసుల నిఘాలో బయటపడింది. దొరిక్కపోతేగా అక్రమ ఇసుకదందా జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. దొరికితే దొంగ, దొరకకపోతే దొరఅన్నట్లుగా బద్వేలులో ఇసుక దందాలు ఎక్కువ అవుతున్నాయి. గత ప్రభుత్వంలో ఈ ఇసుక దందాలు జరిగి కోట్లకుపగడలెత్తడంతో ఆ పాలసీని రద్దు చేసి పేదలకు ఉచితంగా ఇసుకను అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం నూతనవిధానాన్ని అమలు చేస్తే వాటిని కూడా తప్పుదోవ పట్టించి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. బద్వేలులో ఇసుక దందా వ్యాపారం రోజురోజుకు పెరిగిపోతోంది. అనుకోకుండా తనిఖీలు జరిగినపుడు మాత్రం పోలీసులు పట్టుకుంటున్నారు తప్ప మిగిలిన సమయాలలో ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు స్పష్టంగా కనపడుతోంది.

## వైసిపి కార్యకర్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటా

ప్రొద్దుటూరు నవంబర్ 14 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను సంరక్షించేందుకు అన్ని రకాలుగా అండగా ఉంటానని వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. స్థానిక రాస్తా హోటల్లో గురువారం పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాచమల్లు మాట్లాడుతూ గత ఎన్నికల్లో చెప్పినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలను ప్రజలకు అందించలేదని, ప్రశ్నిస్తే అన్యాయంగా, అక్రమంగా కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారన్నారు. చివరికి క్షమాపణలు కూడా చెప్పించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. మునుపెన్నడూ రాష్ట్రంలో ఏ పార్టీ, ఏ నాయకుడు ఈ విధంగా చేయలేదన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలైనా ఇంత వరకు చెప్పినవి చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. విజయవాడ వరదలపై దుష్ప్రచారం, తిరుమల లడ్డు, మదనపల్లిలో పత్రాలు కాల్చారని, షర్మిల, జగన్కు ఆస్తి వివాదం ఇలా ఏదో ఒక వివాదాన్ని రేపి పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని తెలిపారు. నిరుద్యోగులు తమకు నిరుద్యోగ భృతి రాలేదని, తల్లిదండ్రులు తమకు అమ్మ ఒడి రాలేదని అడిగినా కూటమి ప్రభుత్వం కేసులు పెట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. అక్రమంగా కార్యకర్తలపై కేసులు పెడితే రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలకంటే ముందుగా తాను స్పందిస్తానని తెలిపారు. పోలీసుల లాఠీలకు తన వీపు అడ్డు పెడతానన్నారు. ఏ విత్తనం వేస్తే అదే ఫలాలు వస్తాయన్న విషయాన్ని నాయకులు, అధికారులు గుర్తు పెట్టుకోవాలని హెచ్చరించారు. మళ్లీ జగన్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇదే పరిస్థితి పునరావృతం అవుతుందన్నారు. ప్రజా సేవ చేయడానికి అధికారం అవసరమని, కార్యకర్తలను సంరక్షించేందుకు ధైర్యం, త్యాగం, ప్రేమ కావాలని అన్నారు. 24 గంటలు, 365 రోజులు కార్యకర్తల కోసం పనిచేస్తానని తెలిపారు. ముందుగా తనపై టిడిపి సోషల్ మీడియా పెట్టిన పోస్టులపై మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఆయన ఫిర్యాదు చేశారు. వైసిపి సోషల్ మీడియా ప్రతినిధులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో టిడిపి సోషల్ మీడియా వారిపై కూడా అవే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, ఆప్కాబ్ మాజీ చైర్పర్సన్ మల్లేల ఝాన్సీరాణి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు టంగుటూరు మారుతిప్రసాద్, వైఎస్సార్సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరు నాగేంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ ఎం.ప్రభాకర్రెడ్డి, వైఎస్సార్సీపీ ప్రొద్దుటూరు, రాజుపాళెం మండల కన్వీనర్లు మార్తల ఓబుళరెడ్డి, గుద్దేటి రాజారాంరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు

## క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అద్దేపల్లి ప్రతాప్ రాజు

### రాజంపేటకు మొదటి నామినేటి పదవి

రాజంపేట అర్బన్, నవంబర్ 14 ప్రభాతవార్త



రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్గా రాజంపేట మండలం ఇసుకపల్లి కు చెందిన అద్దేపల్లి ప్రతాప్ రాజు ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో క్షత్రియ కార్పొరేషన్ కు ప్రభుత్వం 15 మంది డైరెక్టర్లను నియమించింది. అందులో మొదటి పేరు ప్రతాప్ రాజు(బుజ్జీ) కావడం విశేషం. జగన్ హయంలో పార్టీ కార్యక్రమాలను చురుకుగా నిర్వహించారు. పార్టీ కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొన్నారు. ప్రజా వ్యతిరేక కార్యకలాపాల్లో నాటి పాలక పక్షానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. పాలక పక్షానికి వ్యతిరేకంగా పలు ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పార్టీకి విదేయతగా ఉంటూ పనిచేశారు. జగన్ హయంలో పలుమార్లు ఇబ్బందులు కూడా పడ్డారు. అయినా ఏమాత్రం ఖాదర్ చేయకుండా పార్టీ కోసం అంకితభావంతో పనిచేశారు. ఫలితంగా ప్రభుత్వం ప్రతాప్ సేవలను గుర్తించి రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్గా అవకాశం కల్పించింది. తనపై నమ్మకంతో క్షత్రి కార్పొరేషన్ డైరెక్టర్ గా అవకాశం కల్పించినందుకు ప్రతాప్ రాజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టణంలోని అక్రమ కట్టడాల మాటేమిటి కమిషనర్ గారూ

### ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ

ప్రొద్దుటూరు నవంబర్ 14 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని నూతన కూరగాయల మార్కెట్ సమీపంలో పెద్దమ్మ గుడిని కేవలం దళితుడు నిర్మించాడని గుడికి సంబంధించిన గదులను మున్సిపల్ కమిషనర్ తొలగించారని ఆరోపించారు గురువారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెద్దమ్మ దేవాలయ ప్రాంగణంలో అమ్మవారికి ప్రసాదం కోసం ఏర్పాటు చేసుకున్న గదులను తొలగించడలో కమిషనర్ అవాస్తవాలు మాట్లాడుతున్నారని అన్నారు. హైకోర్టు వారు పిడిషనర్ ఐన నాతో వివరణ తీసుకొని గదులు తొలగించమని ఆదేశాలు ఇచ్చిందన్నారు. కానీ కమిషనర్ హైకోర్టు ఆదేశాల మేరకే గదులను తొలగించాను అనడం సరికాదన్నారు. పట్టణంలోని వివేకానంద క్లాత్ మార్కెట్ ఎదురుగా బ్రాందీ షాపు నిర్వహిస్తున్న భవనం గత 40 ఏళ్లగా ప్రజలకు అసౌకర్యంగా ఉన్న అక్రమంగా నిర్మించిన మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లో ఆయన అనుమానం వ్యక్తం చేశారు. దళిత నాయకుడిని కాబట్టి పెద్దమ్మ గుడి గదులను తొలగించారని ఆరోపించారు. కొర్రపాడు రోడ్డులోని రిలయన్స్ మాల్ పక్కన జనరేటర్ రూమ్ అక్రమ కట్టడం అని అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు. సోమవారం మిమ్ములను కలిసి ప్రొద్దుటూరులోని అక్రమ కట్టడాలకు సంబంధించిన వివరాలను కమిషనర్కు అందిస్తామని వాటిపై విచారణ చేసి మూడు రోజుల లోపల అక్రమ కట్టడాలను తొలగించి కమిషనర్ నిజాయితీని నిరూపించుకోవాలని పేర్కొన్నారు. ఒకవేళ ఎలాంటి చర్యలు తీసుకోకపోతే కమిషనర్ అవినీతిపరుడుగా భావించాల్సి వస్తుందని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సనాతన ధర్మంపై మాట్లాడుతుంటే స్థానికంగా మాత్రం భిన్నంగా ఉందన్నారు. బిజెపి ప్రొద్దుటూరు నియోజకవర్గ కన్వీనర్ ముఖ్య అనుచరుడు అయిన ఆంజనేయులు కమిషనర్ కు ఫిర్యాదు చేసారన్నారు. ఒక దళిత నాయకుడు పైకి యేదుగుతుంటే జీర్ణించుకోలేక ఎన్నో ఫిర్యాదులు వస్తాయని వాటిపై విచారణ జరిపించుకోవాల్సిన అవసరం కమిషనర్ కు ఉందన్నారు. ఈ సమావేశంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పల్లెపండగ పనులన్నీ వేగవంతం చేయండి

నిమ్మనపల్లె, నవంబర్ 14 ప్రభాతవార్త :



పల్లె పండగల్లో చేపట్టిన పనులన్నింటిని వేగవంతం చేయాలని వందశాతం గ్రౌండింగ్ పూర్తి చేసి సంక్రాంతిలోగా పనులన్నింటిని పూర్తి చేయాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ వివరించారు. గురువారం స్థానిక శ్రీశక్తి భవనంలో జరిగిన అధికార సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత, నిష్పక్షపాతం, చట్టప్రకారం పిజిఆర్ఎస్ ధరఖాస్తులను మండల స్థాయి అధికారులు పూర్తి చేయాలని హౌస్‌ఓల్డ్ జిఓట్యాగింగ్, ఇండ్ల నిర్మాణ ప్రగతి, ఎన్‌సిపిఐలో బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింగ్ అంశాల్లో తహశీల్దార్, ఎంపిడిఓ, డిటి, విఆర్‌ఓలు, గ్రామ సచివాలయ కార్యదర్శులు, ఇంజనీర్ అసిస్టెంట్లు, ఇతర మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆయా అంశాలు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ దిశానిర్ధేశం చేశారు. ఈస ందర్భంగ్గఆ ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధంగా సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో వేగవంతంగా, నాణ్యతగా చట్టప్రకారం పరిష్కరించాలన్నారు. చుక్కల భూములు, ఇనాంభూములు, ఫ్రీ హోల్డర్ రిజిస్ట్రేషన్ పరిశీలన వేగంగా, పారదర్శకంగా, పక్కాగా విచారణచేసి పరిష్కరించాలన్నారు. మండలంలో ప్రగతి బాగుందని మండల స్థాయి అధికారులు అభినందించారు. జియో ట్యాగింగ్‌లో 78శాతం చేయడం సంతోషకరమన్నారు. ఒకే దేశం, ఒకే విద్యార్థి నినాదంతో ప్రభుత్వం ప్రయోగాత్మకంగాచేపట్టిన అపార ఐడి జనరేషన్‌ను వందశాతం పూర్తి చేయాలన్నారు. మండలంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎద్దులబండ్లు, ట్రాక్టర్లచే, మనుషులచే ఇసుకను వేసుకొని గృహనిర్మాణాలకు ఉపయోగించుకోవచ్చునని, ఇసుకను ఇతర మండలాలకు కూడా తోలుకోపోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎల్ రాఘవేంద్ర, తహశీల్దార్ ధనాంజనేయులు, మండల ప్రత్యేక అధికారి ప్రసాద్, ఎంపిడిఓ పరమేశ్వర్‌రెడ్డి, పాలనాధికారి రమేష్, హౌసింగ్ డిఈ రమేష్‌రెడ్డి, వ్యవసాయ అధికారి మురళి, ఏపిఓ రమేష్, ఏపిఎం మురళి, తాలూకా కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ రామ్‌ప్రసాద్, అర్ఐ అనంతలక్ష్మి, సర్వేయర్లు గోఫి, ఇంతియాజ్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. అనంతరం ముష్టూరు గ్రామంలో వ్యవసాయక భూములను పరిశీలించారు.

## ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేని టిడిపి వైసిపి

ప్రొద్దుటూరు నవంబర్ 14 ప్రభాతవార్త




ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ప్రజా సమస్యల పట్ల అభివృద్ధి పట్ల వైసిపి టిడిపి లకు చిత్తశుద్ధి లేదని అది కేవలం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ పాలనలోని నిజమైన అభివృద్ధి సాధ్యమైందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎస్ ఇర్ఫాన్ భాషా పేర్కొన్నారు. గురువారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో 13వ వార్డు కౌన్సిలర్ గా ప్రజలకు తాను తెరుసురని కానీ పట్టణంలోని సమస్యలపై గతంలో ఎన్నోసార్లు ప్రశ్నించానని తెలిపారు. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న తాను ఏపీ ఇండియన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ షర్మిలమ్మ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. అప్పటినుండి కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేశానన్నారు. పార్టీ అధిష్టానం గుర్తించి తనను నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియమించిన షర్మిలమ్మకు సహకరించిన జిల్లా అధ్యక్షులు విజయ జ్యోతి కి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని డాక్టర్ వైఎస్ఆర్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు వైసిపి మరియు టిడిపి పాలనలో ప్రొద్దుటూరు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఇరు పార్టీలు దొందు దొందే అని ఆయన అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి మాజీ ఎమ్మెల్యే రాచపల్లు శివప్రసాద్ రెడ్డి పై ఎన్నో విమర్శలు చేశారని, అధికారం చేపట్టిన వెంటనే రాచమల్లు అవినీతిపై విచారణ జరిపిస్తానన్న ఎమ్మెల్యే వరద విచారణ చేపట్టకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో వారిద్దరిలోనే ఎవరో ఒకరం అధికారంలో ఉండాలన్న ఒప్పందం కుదుర్చుకున్నారా అన్న అనుమానం వ్యక్తం చేశారు. రాచమల్లు అవినీతి అరాచకాలపై అసాంఘిక కార్యకలామాలపై అసాంఘిక కార్యక్రమాలపై విచారణ జరపకుండా ఇద్దరు కలిసిపోయారన్న ప్రచారం పట్టణంలో జరుగుతోందన్నారు. గత వైసిపి పాలన లో లాగే టిడిపి పాలనలో కూడా రేషన్ బియ్యం అక్రమ తరలింపు మట్కా గుట్కా కార్యక్రమాలు జరగడం లేదా అని ప్రశ్నించారు. సబ్ రిజిస్టర్ అధికారుల తో ప్రమాణం చేయించిన ఎమ్మెల్యే వరద అక్రమ రేషన్ బియ్యం వ్యాపారుల ను ప్రోత్సహిస్తున్న డీలర్లతో ప్రమాణం చేయించగలరా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్ష నాయకుడిని ప్రజలు నిర్ణయిస్తారని కానీ వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష హోదా కావాలని ప్రభుత్వాన్ని అడగడం విడ్డూరంగా ఉందన్నారు. సంబంధిత నియోజకవర్గం ఎమ్మెల్యేగా ప్రజలు వారిని ఎన్నుకున్నారని వారి సమస్యల పట్ల అసెంబ్లీలో ప్రశ్నించాల్సిన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి పోకపోవడం దురదృష్టకరమన్నారు ప్రజా సమస్యలపై ప్రశ్నించని ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం పట్ల నిత్యం అధికార పక్షాన్ని ప్రశ్నిస్తూనే ఉంటానని పేర్కొన్నారు.

## రాష్ట్రంలో రాజంపేటకు 7 వ స్థానం...

రాజాంపేట, నవంబర్,14, ప్రభాత వార్త :



తెలుగు దేశం పార్టీ ప్రవేశపెట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్రంలోనే రాజంపేట,7, వ స్థానంలో నిలిచిందని ఆపార్టీ నేతలు లక్ష్మీనారాయణ, గీతాంజలి విద్యాసంస్థలు అధినేత వెంకటరమణ లు తెలిపారు. గురువారం వీరు రాజంపేట, పట్టణంలోని సమ్మద్ థియేటర్ దగ్గర ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ నాయకుడు సుగవా సి, బాల సుబ్రమణ్యం ఆధ్వర్యంలో, అత్యంత కీలకం గా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. ప్రతి పల్లెలోని ప్రతి ఇంటా మహిళలు సైతం ముందు కొచ్చి సభ్యత్వం తీసుకున్నారు అన్నారు. గురువారం నాటికి దేశంలో పార్టీలో అన్ని గ్రూపుల కంటే ఎక్కువగా సుగవాసి వర్గం సభ్యత్వ నమోదు చేసిందన్నారు. ఇప్పటికీ 37000,సభ్యత్వాలు చేసి రాష్ట్రంలోనే రాజంపేటను 7వ స్థానంలో నిలిపిన ఘనత సుగవాసికే దక్కిందన్నారు. ఇప్పటివరకు చేసిన 37000, వేల సభ్యత్వాలకు ఆయనత్సొంతంగానే డబ్బులు పెట్టారని చెప్పారు. మరో నాలుగు రోజుల్లో 50000వేలు సభ్యత్వాలు, ఆయన ఆధ్వర్యంలో చేస్తామని తెలిపారు.

## డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

### అసెంబ్లీలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి

పీలేరు, నవంబరు 14 ప్రభాతవార్తః



కలికిరి మండల పడకల ఆసుపత్రిని ఏర్పాటుచేయాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి అసెంబ్లీలో లేవనెత్తారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి 2013 సంవత్సరంలో వాల్మీకిపురం, పీలేరు, కలికిరి, మండలాల్లో ప్రజల్ని ఉద్దేశించి మూడు చోట్ల 100 పడకల ఆసుపత్రులు ఏర్పాటుచేయాలని జీవో జారీ చేశారని వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత వారు వాల్మీకిపురం, పీలేరులో మాత్రమే వంద పడకల ఆసుపత్రులు నిర్మించారని కలికిరిలో క్యాన్సల్ చేయడం జరిగిందని ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిగురువారం అసెంబ్లీలో స్పీకర్ అయ్యన్న పాత్రుడికి విన్నవించుకున్నారు. కలికిరి పట్టణంలో సీఆర్‌పీఎఫ్,ఐటీబీపీ, జేఎన్టీయూ , సైనిక్ స్కూల్‌లతో పాటు మరిన్ని కళాశాలు నిర్మించడం జరిగిందని జనాభా పెరుగుదలకు అనుగుణంగా పేదలకు ప్రజలకు వంద పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అలాగే పీలేరు, కలికిరి,వాల్మీకిపురం పట్టణాల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో డయాలసిస్ సెంటర్ లేక ప్రజలు రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాహనాలు పెట్టకోవడంతో పాటు మదనపల్లె, తిరుపతి, నెల్లూరుకు వెల్లడం జరుగుతుంది. అలా కాకుండా కలికిరిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుచేసి అక్కడి ప్రజలను ఆదుకోవాలని ఎమ్మెల్యే అసెంబ్లీలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి విన్నవించుకున్నారు.

## పీలేరులో ఘనంగా బాలల దినోత్సవం కార్యక్రమాలు

పీలేరు, నవంబరు 14 ప్రభాతవార్తః

మండలంలో బాలల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రయివేటు విద్యాసంస్థల్లో భారతదేశ ప్రప్రథమ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముందుగా పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలు, సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కరబరిచిన పిల్లలకు బహుమతులు ప్రధానం చేశారు. స్థానిక అజంతా టాకీస్ రోడ్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈకార్యక్రమానికి హాజరైన ఐసీడీఎస్ పీలేరు ప్రాజెక్టు సీడీపీఓ రాజమ్మ, చిన్నారులకు రోజా పూలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇతర విద్యా సంస్థల్లోను నిర్వాహకులు నెహ్రూ జయంతిని సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులు భవిష్యత్ సమాజానికి దేశ ప్రగతికి దిశ , నిర్దేశం చేసే స్థాయికి ఎదగాలని అభిలాషించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త చిన్నమ్మ, సహాయకురాలు రాబియా ఖాదర్, విద్యార్థులు పాల్గొన్నారు.



## చిల్డ్రన్స్ డే సందర్భంగా దివ్యాంగులకు ఆటల పోటీలు

ప్రొద్దుటూరు నవంబర్ 14 ప్రభాతవార్త




వికసిత ఫౌండేషన్ మరియు ఓం శ్రీ గీతా సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే సందర్భంగా వికాస్ విహార్ దివ్యాంగుల పాఠశాలలో పిల్లలకు ఆటల పోటీల కార్యక్రమం గురువారం నిర్వహించి ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేసినట్లు వికచిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సునీత సైకాలజిస్ట్ , అశ్విని కడప, డాక్టర్ పవన్, జ్యోతి హాస్పిటల్ సంస్కృతి స్వచ్ఛంద సంస్థ అధినేత ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నట్లు ఆమె తెలిపారు.

## షీ సంస్థ ఆధ్వర్యంలో యోగాసన ప్రదర్శనలు

పీలేరు, నవంబరు 14 ప్రభాతవార్తః

షీ సంస్థ వీవైఏ ఎస్ఏ బెంగుళూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీభువన విద్యాలయ పాఠశాల నందు యోగశ్రీ అవార్డులను గురువాం ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో భాగంగా గత 15 రోజులుగా ప్రతిరోజు నిత్యయోగ సాధనను కొనసాగించి చిల్డ్రన్స్‌డే సందర్భంగా యోగాసన ప్రదర్శన , యోగాసనాలలో ప్రావీణ్యం ప్రదర్శించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మోడల్స్ బహుకరించడం జరిగింది. షీ సంస్థఅధ్యక్షురాలు డాక్టర్ పీవీఎస్ లక్ష్మీ, లీగల్ అడ్వైజర్ రాయలసుధాకర్‌రాయల్ తెలియజేశారు. రాయల సుధాకర్ రాయలు మాట్లాడుతూ మొక్కై వంగనిది మానై వంగునా అన్న తీరుగా విద్యార్థి దశ నుంచే యోగ విద్యలో విద్యార్థులు సాధన చేయాలన్నారు.

## ప్రణాళికలతోనే పంచాయతీల అభివృద్ధి

**అట్లూరు , నవంబర్ 14, ప్రభాతవార్త :**

పక్క ప్రణాళికలతోనే పంచాయతీల అభివృద్ధి సాధ్యమని ఎంపీడీవో భాస్కర్ బాబు తెలిపారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల పరిధిలోని 12 గ్రామపంచాయతీలలో ఉన్న సర్పంచ్, ఉప సర్పంచ్ లు, ఎంపీపీ, జడ్పిటిసి సభ్యులు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వెలుగు వివో లు అందరూ కూడా నేడు ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీలను ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలనే అంశంపై శిక్షణ ఉంటుందని ప్రతి ఒక్కరూ హాజరవ్వాలని పలు సూచనలు, సలహాలు పై ప్రతి ఒక్కరూ చర్చించుకుని ఒక నిర్దిష్టమైన ప్రణాళికలతో పంచాయతీల అభివృద్ధికి దోహదపడాలని ప్రతి ఒక్కరూ ఆధార్ లింక్ ఉన్న మొబైల్ ను వెంట తెచ్చుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామాలలో ఉన్న సమస్యలను చర్చించుకుని గ్రామపంచాయతీలలో పారిశుద్ధం, వ్యర్థాల నిర్వహణ, త్రాగునీటి సరఫరా, విద్యుత్ దీపాలు, విద్యుత్ బిల్లులు, మొదలైన సమస్యల పరిష్కారం పనుల అభివృద్ధి కొరకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా పిల్లల దినోత్సవ వేడుకలు

**పెనగలూరు, నవంబర్ 14, ప్రభాతవార్త:**



మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో చాచా నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని పిల్లల దినోత్సవాన్ని ఘనంగా జరిగినట్లు ఎంఈఓలు గిరి వరదయ్య, నాగసుబ్బరాయుడు తెలిపారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎన్ ఆర్ పురం ప్రాథమిక పాఠశాల, కొత్తపల్లి, పెనగలూరు ఎస్టీ కాలనీ, పెనగలూరు, సిద్ధవరం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 37 పేద విద్యార్థులకు మోపూరి.సుజాతమ్మ ఎం.శేషారెడ్డి దంపతుల సహకారంతో ఎన్ ఆర్ పురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తిధి భోజనం అందించడమే గాక దుస్తులను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎంఆర్సిసి సిబ్బంది సిఆర్పిలు పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధిపై శిక్షణ

**చిన్నమండెం, నవంబర్ 14, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సభా కార్యాలయంలో గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ (జిపిడిపి)కి సంబంధించి ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎల్ డిఓ రాయచోటి లక్ష్మీపతి హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లుతూ గ్రామాల అభివృద్ధిపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, ఎపిఓ, ఎఇ పి ఆర్, ఎఇ ఆర్ డబ్ల్యుఎస్, వెటర్నరీ డాక్టర్, ఐసిడిఎస్ సూపర్వైజర్, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ప్రజలకు మేలు జరిగేలా పనులు ఉండాలి : ఎంపీపీ

**వీరబల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త:**



ప్రభుత్వం ప్రస్తుతం చేపడుతున్న అభివృద్ధి పనులు ప్రజలకు మేలు జరిగేలా పనులు ఉండాలని ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని సర్పంచులకు, ఎంపీటీసీలకు వెలుగు సిబ్బందికి ఉపాధి హామీ ఇబ్బందికి గ్రామాల అభివృద్ధి గ్రామాల నిధుల ప్రణాళిక గ్రామ సభల నిర్వహణపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశం మండల సభ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశం ఎంపీడీవో నూర్జహాన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహించబోయే అభివృద్ధి పనులు ప్రజలకు మేలు జరిగేటట్లు ఉండాలని ఆయన సూచించారుఅందుకు తగువిధంగా ప్రణాళికలను తయారు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజల అవసరాలను గుర్తించి పనులు చేపట్టాలని తెలిపారు. ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను గుర్తించి అవి చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి రామచంద్రారెడ్డి పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది తెలుగు ఏపీఎం ఖాదరవల్లితదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**వీరబల్లి,నవంబర్ 14 , ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో గురువారం గ్రంధాలయ వారోత్సవాలను బాలల దినోత్సవం సందర్భంగా ప్రారంభించడం జరిగింది. గ్రంథాలయ అధికారిని విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముందుగా మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులచే నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈనెల 14వ తేదీ నుండి 20 తేదీ వరకు నిర్వహించే గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆమె కోరారు. విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రతిరోజు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

**చిన్నమండెం, నవంబర్ 14, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గురువారం గ్రంధాలయ వారోత్సవాలను పురస్కరించుకొని వారోత్సవాలను గ్రంథ పాలకుడు ఆంజనేయులు రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు శివశంకర్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఆయన చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు. చాచా నెహ్రూ జయంతిని మనం బాలల దినోత్సవంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని గ్రంథపాలకుడు ఆంజనేయులు రెడ్డి తెలిపారు. అనంతరం పాఠకులకు, విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు పంచిపెట్టారు. నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని వినియోగించుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు.

## ఘనంగా బాలల దినోత్సవం

**చిన్నమండెం,నవంబర్ 14, ప్రభాతవార్త:**



మండలంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వి.రమేష్ చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి బావి బారత పౌరులని, వారికి విద్యతో పాటు శారీరక మానసిక వికాసం కొరకు క్రీడలు సాంస్కృతి కార్యక్రమాల అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం విద్యార్థులకు క్రీడా స్ఫూర్తిని పెంపొందించే వకృత్వ వ్యాసరచన ఆటపాట పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ నాగ నవీన్ కుమార్, సుబ్బరాయుడు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

**కడప లీగల్, నవంబరు 14, ప్రభాతవార్త:**

నగరంలోని ప్రభుత్వ అంధుల బాలుర పాఠశాలలో, రాష్ట్రీయ సేవావా సమితి ప్రత్యేక పాఠశాలలో గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫక్రుద్దీన్ బాలల దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబరు 14 బాలల దినోత్సవాన్ని జరుపుకుంటామని నేటి బాలలే రేపటి పౌరులని భారతదేశ మొదటి ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూకు పిల్లలు ఇష్టమని అందుకే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. బాలలందరికి ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని 2015 పథకం గురించి వివరించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబుల్డ్ అండ్ సీనియర్ సిటిజన్ సూపరింటెండెంట్, ప్రత్యేక పాఠశాల హెడ్మాస్టర్లు, టీచర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సాగునీటి ఎన్నికలపై అధికారులకు శిక్షణ



**బద్వేలు ,నవంబర్14 (ప్రభాతవార్త):**

త్వరలో జరిగే సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలపై ఆర్డీవో చంద్ర మోహన్ అద్యక్షతన అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలోపోరుమామిళ్ల, బద్వేలులో పనిచేస్తున్న తహశీల్దార్లు, ఎంపీడీవో, డిప్యూటి తహశీల్దార్లు, నీటి పారుదల శాఖాధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో చంద్రమోహన్ మాట్లాడుతూ త్వరలో జరిగే నీటి సంఘంఎన్నికలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచనలు ఇచ్చారు.ఈ ఎన్నికల నిబంధనలపైఅవగాహన కలిగి శిక్షణలో ఇచ్చే సలహాలు, సూచనలు పాటిస్తూ సిద్దంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుగంగ ఈఈ పోరుమామిళ్ల క్రిష్ణారెడ్డి, డిఈఈ వేణుగోపాల్రెడ్డి, ప్రతాప్రెడ్డిలతో పాటు మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు, వివిద శాఖల అధికారులు, గజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

### నేడు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీపై శిక్షణ

**ఖాజీపేట, నవంబర్ 14, ప్రభాతవార్త:**



ఖాజీపేట మండల పరిషత్ కార్యాలయం నందు నేడు అనగా శుక్రవారం నాడు 2025-26 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక(జిపిడిపి) తయారీపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఖాజీపేట ఎంపీడీఓ దివిజ సంపతి ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఖాజీపేట నందు ఉదయం 9:00నుండి సాయంత్రం 6:00గంటల వరకు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఖాజీపేట మండలంలోని ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు మరియు వెలుగు సిబ్బంది పాల్గొంటారని ఈ శిక్షణా కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీల ద్వారా మండల అభివృద్ధి ప్రణాళిక తయారీలో పాటించవలసిన నియమ నిబంధనలు మరియు నూతనంగా వచ్చిన మార్పులకు కూలంకుషంగా వివరించడం జరుగుతుందని తెలియజేశారు.

## జవహర్ లాల్ నెహ్రూకి నివాళులు

**ఖాజీపేట, నవంబర్ 14, ప్రభాతవార్త:**




భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినోత్సవం మరియు ఆయన పుట్టినరోజుకి గుర్తుగా జరుపుకునే బాలల దినోత్సవం సంధర్భంగా ఖాజీపేటలో కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ చైర్మెన్ గున్నంపాటి వెంకటరమణ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా గున్నంపాటి రమణ మాట్లాడుతూ మన దేశ తొలి ప్రధాని, నేటి బాలలే రేపటి పౌరులు అని నినదించి వారిని భావిభారత నిర్మాతలుగా అభివర్ణించిన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని ప్రతి ఏటా బాలల దినోత్సవం జరుపుకుంటున్నామని ఈ సంధర్భంగా బాలలందరికి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గున్నంపాటి రమణ, హాజీ గౌస్, ఇంతియాజుద్దీన్ పాల్గొన్నారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్పై అవగాహన

**దువ్వూరు, నవంబర్ 14, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన దువ్వూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్న సింగనపల్లి సచివాలయం నందు గురువారం ఎన్సీడీ సీడీ 3.0 క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభోత్సవంలో బాగంగా వైద్యాధికారిణి ఎస్.రోషిణి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహణ కల్పించారు. ఫీల్డ్ స్టాఫ్ అందరికి వారంలో ఐదు రోజులు, రోజుకు ఐదు గృమాలను సందర్శించి క్వాలిటీ పరంగా సర్వే చేయాలని ఆదేశించారు. ఫీల్డ్ సిబ్బంది ఇంటికి వెల్లేటప్పుడు ఆ ఇంట్లో ఉన్న సభ్యులు 18సంవత్సరాలు పైబడిన వారికి బీపీ, షుగర్, ఎత్తు, బరువు, హిమోగ్లోబిన్, క్యాన్సర్ పరీక్షలు మరియు ఇతర అవసరమైన అన్ని పరీక్షలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి పి.రాజగోపాల్, సీహెచ్ఓ విజయకుమారి, హరి చందన, సీహెచ్ఓ, ఆరోగ్య కార్యకర్త తులసీ కుమారి, ఆశా, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేతాతత్వరుడు తిరుపాల్ రెడ్డి

**దువ్వూరు, నవంబర్ 14, ప్రభాతవార్త:**



రాజకీయ రంగంలో, విద్యారంగంలో, సామాజిక రంగాలలో ఇరగం రెడ్డి తిరుపాల్ రెడ్డి చేసిన కృషి ప్రశంసనీయం అని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కొనిఆడారు. గురువారం ఉదయం తాడేపల్లిలోని జగన్మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో డా.తవ్వా వెంకటయ్య రచించిన 'దువ్వూరి సీమలో ఇరగంరెడ్డి' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సంధబ్బంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లా రాజకీయాలలో ప్రధానంగా మైదుకూరు నియోజకవర్గంలో ఇరగం రెడ్డి తిరుపాల్ రెడ్డి కుటుంబం రాజకీయం గాను, అటు విద్య, సామాజిక రంగాలలోనే విశేశమైన కృషి చేస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యా వెలుగులు అందించారని తెలిపారు. జిల్లా రచయితల సంఘం అధ్యక్షులుఆచార్య మూల మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ విద్యా సౌకర్యాలు పెద్దగా లేని దువ్వూరు ప్రాంతంలో ఇరగంరెడ్డి వారి కుటుంబం ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యాదానం చేసిందని, డాక్టర్ తవ్వా వెంకటయ్య దువ్వూరి సీమలో ఇరగంరెడ్డి అనే పుస్తకంలో ఇరగంరెడ్డి వారి సమగ్ర చరిత్రను చిత్రీకరించారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరగంరెడ్డి విజయ్గోపాల్ రెడ్డి, జొన్నవరం వీరారెడ్డి, కేశవరెడ్డి, వీరం రెడ్డి సత్యనారాయణ రెడ్డి, సిరిగిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వీరం రెడ్డి ప్రణీత్కుమార్ రెడ్డి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

**బద్వేలు అర్బన్ , నవంబర్14 ప్రభాతవార్త :**



పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుని వాసవిక్లబ్ అధ్యక్షులు భార్గవ్, సెక్రటరీ సుధాకర్, ట్రెజరర్ వినోద్కుమార్, వనితాక్లబ్ అధ్యక్షురాలు అక్కిశెట్టిజ్యోతిర్మయి, సెక్రటరీ పబ్బతి శ్రీదేవిల ఆధ్వర్యంలో పోరుమామిళ్ల రోడ్డులోని సరస్వతి శిశుమందిరంలోని విద్యార్థులకు అవసరమైన నోటుబుక్, పెన్సిల్, తదితర విద్యా సామాగ్రిని ఆర్యవైశ్యవర్తక సంఘం అధ్యక్షులుకేవి.సుబ్బారావు, జాయింట్ సెక్రటరీ వైభవ్ ప్రసాద్, చాటకొండు వెంకటసుబ్బయ్య, శిశుమందిరం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, సెక్రటరీ శ్రీనివాసులు చేతుల మీదుగా వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా పండిట్జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలల దినోత్సవాన్ని మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నిర్వహించుకుంటామని నెహ్రూకు చిన్న పిల్లంటే ఎంతో ఇష్టమని, పిల్లలు నెహ్రూనూ ప్రేమగా చాచా అని పిలిచేవారని పిల్లలకు వివరించి బాలల దినోత్సవం గురించి వివరించారు. నేటి విద్యార్థులందరూ వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకుపోవాలన్నారు. వాసవి, వనితాక్లబ్ ఆధ్వర్యంలో విద్యాసామాగ్రిని అందిజేసిన వారికి అభినందించారు.

## నిరుద్యోగ యువత జాబ్మేళాకు తరలిరండి

**తంబళ్లపల్లె, నవంబరు 14, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండల కేంద్రంలోని శ్రీటీఎన్ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటీఐలో ఈనెల 19న జరిగే జాబ్ మేళాకు నిరుద్యోగ యువత తరలి రావాలని ఆ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు ఉపాధి కార్యాలయం మరియు సీడాప్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ జాబ్ మేళాలో ముత్తూట్ ఫైనాన్స్, అమరరాజా బ్యాటరీస్, అపోలో ఫార్మసీ, తదితర కంపెనీలు పాల్గొంటాయని మరిన్ని వివరాలకు 9618655759 నంబరును సంప్రదించాలని తెలిపారు.

## అనారోగ్యంతో విలేకరి సుబ్బరాయుడు ఆకస్మిక మృతి

**కడప క్రైం, నవంబరు 14, ప్రభాతవార్త:**

కడప నగరంలోని చలమారెడ్డిపల్లెలో నివాసం ఉంటున్న పాత్రికేయుడు సుబ్బరాయుడు(50) ఆకస్మిక మృతి చెందాడు. ఇతనికి గత కొద్ది రోజుల క్రితం చలమారెడ్డిపల్లె సమీపంలోని కియా మోటార్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. అప్పట్లో సుబ్బరాయుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్నాడు. అయితే ఆరోగ్యంగా ఉన్నప్పటికీ ఇటీవల ఆరోగ్యం క్షీణించడంతో గురువారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సుబ్బరాయుడు వార్తాపత్రికలో పాత్రికేయుడుగా కొన్ని సంవత్సరాలుగా పనిచేశాడు. నగరంలోని రాజకీయాలకు, ఇతర అధికారులకు సుపరచితుడు. అయితే సుబ్బరాయుడు సౌమ్యంగా కలుపుగోలుగా ఉండే ఆయన మృతితో పలువురు పాత్రికేయులు, ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయన నాయకులతో పాటు స్నేహితులు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శుక్రవారం స్వగ్రామమైన చలమారెడ్డిపల్లెలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

### భవిష్యత్తులో భూగర్భ జలాల పెంపునకు సమగ్ర ప్రణాళిక

**తంబళ్లపల్లె, నవంబరు 14, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2025-26 ఆర్థిక ఏడాదిలో భవిష్యత్తులో భూగర్బ జలాల పెంపునకు సమగ్ర ప్రణాళిక రూపకల్పనకు దోహదపడుతుందని ఏపీవో అంజనప్ప, ఈసీ రామన్నలు తెలిపారు. గురువారం తంబళ్లపల్లె పంచాయతీ ఇట్నేనివారిపల్లిలో గ్రామ చిత్రపటం ద్వారా సాగునీటి వనరులు, అటవీ భూములు, ప్రభుత్వ భూములు, కార్యాలయాలు గుర్తించి భవిష్యత్తులో పంచాయతీలో భూగర్బ జలాల అభివృద్ధితో పాటు సామాజిక వనరుల ఉత్పత్తి, వ్యవసాయాధారిత భూముల్లో చేపట్టాల్సిన పనులు, రహదారులను గుర్తించి ఉపాధి హామీ పథకం ద్వారా వచ్చే ఆర్థిక ఏడాది నుంచి పనులు చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె, ఎర్రసానిపల్లె, ఆర్ఎన్.తాండా, కొటాలలో నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో టెక్నికల్ అసిస్టెంట్ రమేష్, నరసింహులు, వేమ నారాయణ, గణేష్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

### పుత్తా రామచంద్రయ్య ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు

**సిద్దవటం, నవంబరు 14, ప్రభాతవార్త:**

సిద్దవటం మండలంలోని భాకరాపేట, గాంధీవీధి, బెటాలియన్ పలు ప్రాంతాల్లో రాజంపేట నియోజకవర్గ తెదేపా ఇన్ఛార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం ఆదేశాలతో సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య గురువారం మాట్లాడుతూ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారని రాష్ట్ర సీఎం చంద్రబాబునాయుడు పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేశారన్నారు. సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి రూ.5లక్షలు ప్రమాద బీమా అందజేస్తామన్నారు. మరణించిన వ్యక్తి కుటుంబానికి మట్టి ఖర్చుల కింద రూ.10వేలు అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకుడు పుత్తా బాలయ్య, బీసీ నాయకులు శివశంకర్గౌడ్, మాజీ ఉపసర్పంచ్ వెంకటరమణ నాయుడు, మాజీ వార్డు మెంబర్ పుత్తా ఎల్లయ్య, భాకరాపేట టీడీపీ నాయకులు కొత్తమద్ది ఈశ్వరయ్య, శ్రీరామ చలపతి, యాకసిరి నరసింహులు, మండల టీడీపీ అధ్యక్షులు పుత్తా సుధీర్ రాయల్, సిద్దవటం టీడీపీ యూనిట్ ఇన్ఛార్జి పుత్తా శివానంద రాయల్ తదితర పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.

## నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు

**సంబేపల్లె, నవంబరు 14, ప్రభాతవార్త:**



నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తుకు దిక్సూచికలని రాయచోటి ఉప విద్యాశాఖాధికారి శివప్రకాష్రెడ్డి అన్నారు. గురువారం ఉదయం సంబేపల్లె ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలల నేస్తం చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్రెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ రెడ్డిరాణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

**వీరపునాయునిపల్లె, నవంబరు 14, ప్రభాతవార్త :**



వీరపునాయునిపల్లె ఎంపీడీవో కార్యాలయం నందు గురువారం గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ యాక్షన్ప్లాన్ 2025-26కు సంబంధించి జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో చంద్రమౌళీశ్వర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘునాథరెడ్డి మాట్లాడుతూ అధికారులు గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని కోరారు. ఎంపీడీవో మాట్లాడుతూ అధికారులందరు డెవలప్మెంట్ యాక్షన్ ప్లాన్కు సంబంధించి అందరు శాఖల వారిగా నివేదికలు తయారు చేయాలని తెలిపారు. ఈవోపీఆర్డీ నాగభూషణ్రెడ్డి మాట్లాడుతూ ఈ యాక్షన్ప్లాన్లో ప్రతి శాఖ అధికారులు భాగస్వాములేనని, వాటిని ఏ విధంగా తయారు చేసుకోవాలనే దానిపై వివరంగా అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలకు వివరించారు. ఈ విధంగా అందరు కూడా నివేదికలను తయారు చేసి త్వరగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నిశాఖల మండల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## రూ.10వేలు విరాళం అందించిన మైసూరా

**పులివెందుల, నవంబరు 14, ప్రభాతవార్త :**

వేముల మండలంలోని శేషన్నగారిపల్లె గ్రామాభివృద్ధిలో భాగంగా నూతన రామాలయ నిర్మాణానికి టీడీపీ కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జా మైసూరారెడ్డి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని ఆలయ కమిటి సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ మైసూరారెడ్డి రామాలయ నిర్మాణానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించడం గొప్ప విషయం అన్నారు. భగవంతుడు ఆయనను ఆశీర్వదించాలని కోరుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**పులివెందుల, నవంబరు 14, ప్రభాతవార్త :**



పులివెందులలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భారత తొలి ప్రధాని నెహ్రూ, గ్రంథాలయ పితామహుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రంథాలయాల వల్ల కలిగే ప్రయోజనాలను పలువురు వక్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో సత్రం బడి ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, వెంకటప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిట్టిబాబు, గ్రంథాలయ అధికారి కిరణ్కుమార్ పాల్గొన్నారు.

## మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలి

**వేంపల్లె, నవంబరు 14, ప్రభాతవార్త :**

స్వచ్ఛంద సేవకులు సమాజానికి ఉపయోగపడే మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేపట్టాలని టీడీపీ నేత డాక్టర్ లక్ష్మీప్రసాద్రెడ్డి అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయచోటి పిసిఆర్ ఫంక్షన్హాల్లో సోమలరాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర స్థాయి వివిధ రంగాల్లో ప్రత్యేకత చూపిన సేవకులకు అవార్డులు ప్రదానం చేశారు. స్థానిక భవిత దివ్యాంగ కేంద్రం ఐఈఆర్టీ యశోదకు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతయా సోషియల్ సర్వీసు అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించారు. అవార్డు దక్కడం సంతోషాన్ని కలిగించిందని ఆమె తెలిపారు. ఎంఈవోలు జాఫర్ సాదిక్, స్టాలిన్ ఐజాక్లు ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఛైర్మన్ శివరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం

**వేంపల్లె, నవంబరు 14, ప్రభాతవార్త :**

వేంపల్లె పట్టణంలో స్వచ్ఛందంగా తెదేపా సభ్యత్వ నమోదు స్వీకరిస్తున్నామని మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర అన్నారు. స్థానిక వివేకానందరెడ్డి నగర్, గాజులపేట, తదితర ప్రాంతాల్లో గురువారం సభ్యత్వ నమోదు చేపట్టి 500మందికి సభ్యత్వం ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## అధికారం కూటమిదే అయినా వైసీపినాయకులదే కొనసాగుతున్న హవా

### ఆవేదనలో టిడిపిసీనియర్ నాయకులు

**పెద్దమండ్యం నవంబర్ 14 ప్రభాతవార్త**

తంబళ్ళపల్లె నియోజకవర్గ ంలో కూటమిప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికి వైసీపిదే కొనసాగుతుందని టిడిపి సీనియర్ నాయకులు మాజీసర్పంచ్ డిరఘు నాథ అన్నారు. పార్టీపుట్టినప్పటి నుండి ఎన్నో ఒడిదుడుకులు తట్టుకుని పార్టీ కోసం శ్రమిస్తున్న మాకుగుర్తిం పులేకపోవడం చాలా బాధాకరంగా ఉందని ఆ వేదన వ్యకం చేశారు. గతవైసీపిపాలనలో మమ్మల్ని ఎంతగానో వేధించి,ఇబ్బందులకుగురిచేసి,కేసులుపెట్టినవైసీపినాయకులు,ఇప్పుడుటీడిపిలోచక్రంతిప్పుతూన్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి, దీంతో టీడిపిపార్టీలో ముసలం ఏర్పడి వర్గాలుగా విడిపోయాయి. ఇప్పటికేపార్టీపై కార్యకర్తలు, జనసేన, బిజేపి నాయకులు అసహనంతో పార్టీసభ్యత్వానికి దూరంగా ఉన్నారన్నారు. ఇదిఅధిష్టానం గుర్తించాలని వేడుకొంటున్నట్లు తెలిపారు. అసమ్మతి వర్గనాయకులు, బిజేపి, జనసేననాకులతో సమావేశమై తదుపరికార్యాచరణ చేపడతామన్నారు.,



## బాల బాలికలు దేశం గుర్తించే వ్యక్తిగా ఎదగాలి..

**బ్రహ్మం గారి మఠం, నవంబర్ 14, ప్రభాతవార్త**

బాల బాలికలు విద్యార్థి దశ నుండి ఉన్నత లక్ష్యాన్ని నిర్ణయించుకొని దేశం గుర్తించే వ్యక్తిగా ఎదగాలని శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్ తెలి పారు కళాశాల కరస్పాండెంట్ మాజీ మంత్రివర్యులు డాక్టర్ డిఎల్ రవీంద్రారెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ యస్.కె వల్లి ఆదేశాల మేరకు జాతీయ సేవా పథకం (యన్.యస్.యస్) ఆధ్వర్యంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 135వ జయంతిని పురస్కరించుకొని కళాశాలలో ఏర్పాటుచేసిన బాలల దినోత్సవ వేడుకల సందర్భంగా ముందుగా దేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో యన్.యస్.యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ స్వప్న,అధ్యాపకులు శారద,బాల సుబ్బయ్య,జగన్,తులసి,సందీప్,కుమారి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఆత్మహత్యకు ప్రేరేపించి చనిపోవడానికి కారణమైన ముద్దాయిలకు జైలు శిక్ష

**బద్వేలు ,నవంబర్14 (ప్రభాతవార్త):**

పట్టణంలోని ఆంజనేయనగర్కు చెందిన భూమిరెడ్డి శివారెడ్డి, భూమిరెడ్డి విజయభాస్కర్రెడ్డి 3 సంవత్సరాలు జైలు శిక్ష ,రూ.1000లు జరిమానాను కోర్టు విధించింది. వివరాల మేరకు 2014 సంవత్సరంలో ఆంజనేయనగర్లో భూమిరెడ్డి రామసుబ్బారెడ్డి అనే వ్యక్తిని ముద్దాయిలు మోసం చేసి బెదిరించి ఆత్మహత్యకు ప్రేరేపించడంతో ఆ వ్యక్తి చనిపోయాడు. అప్పటి పోలీసులు కేసు నమోదు చేసి ముద్దాయిలైన భూమిరెడ్డి శివారెడ్డి, భూమిరెడ్డి శాంతమ్మ , విజయభాస్కర్రెడ్డి, భూమిరెడ్డి ఇంద్రసేనారెడ్డి లపై కేసు నమోదు చేశారు. విచారణ సమయంలో భూమిరెడ్డి శాంతమ్మ, ఇంద్రసేనారెడ్డిలు మరణించగా కేసులో మొదటి ముద్దాయి అయిన భూమిరెడ్డి శివారెడ్డికి ,మూడవ ముద్దాయి అయిన భూమిరెడ్డి విజయభాస్కర్రెడ్డిలకు శిక్ష ఖరారు చేశారు. 10 సంవత్సరాల క్రితం జరిగిన కేసుకు సంబంధించి నేడు కోర్టులో జరిగిన విచారణ అనంతరం శిక్ష విధిస్తూ జడ్జి తీర్మానం చేశారు. కేసులోసాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి ముద్దాయిలకు శిక్ష పడేందుకు కృషిచేసిన బద్వేలు అర్బన్ సీఐ రాజగో పాల్ను, ఏపీపీ రవిచంద్ర, కోర్టు కానిస్టేబుల్ నాగరాజులను ఉన్నతాధికా రులను అభినందించారు.



## దుప్పట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ

**బద్వేలు అర్బన్ ,నవంబర్14 (ప్రభాతవార్త):**

ఆసరా కోల్పోయిన అనాథ పి ల్లలను అక్కున చేర్చుకుని వారి బా గోగులు చూసుకుంటువంటి షాలో మ్ అనాథాశ్రమం నిర్వాహకురాలు దేవసుధ సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్రెడ్డి అన్నారు. గురువారం విద్యావేత్త కే.శే. సానపురెడ్డి గోపాల్రెడ్డి,భార్య కే.శే.నాగ ఓబుళమ్మద్వితీయ వర్ధంతి సం దర్భంగా వారి కుమారులు సానపురెడ్డి రామగోపాల్రెడ్డి , సానపురెడ్డి రాధాక్రి ష్ణారెడ్డి సహకారంతో షాలోమ్ అనాథాశ్రమంలో ఉండే అనాథ పిల్లలకు దుప్ప ట్లు, నిత్యావసర సరుకులు,రుచికరమైన భోజనం,అలాగేనిరాశ్రయుల వసతి గృహంలో అనాథవృద్దులకు దుప్పట్లు, రుచికరమైన బిర్యానీని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్ర మంలో దేవసుధ, పిడతల రవికుమార్,పవన్కళ్యాణ్, చంద్రతో పాటు పలు వురు పాల్గొన్నారు.



## శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి నూతన విగ్రహ ప్రతిష్ట

**కలికిరి, నవంబరు 14, ప్రభాతవార్త:**



కలికిరి మండలంలోని తనుకువారిపల్లి, మర్రికుంటవారిపల్లి గ్రామంలో శ్రీ సీత సమే త రామలక్ష్మణ ఆంజనేయస్వామి నూతన వి గ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం 4.46 గంటల నుంచి 5.55 గం టల లోపు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహ కులు తెలిపారు. శనివారం విశేష హోమం, దీపారాధన జరుగుతుందని అలాగే ఆదివారం విగ్రహ ప్రతిష్ట అనంతరం అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. భక్తా దులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## జమ్మలమడుగు డీఎస్పీగా వెంకటేశ్వరరావు

**జమ్మలమడుగు, నవంబరు 14, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు పట్టణంలోని సబ్ డివిజనల్ పో లీసు అధికారి కార్యాలయంలో నూతన డీఎస్పీగా కె.వెంకటేశ్వరరావు గురువారం పదవీ బాధ్యతలు స్వీ కరంచారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ తా ను గతంలో ప్రకాశం జిల్లాలో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డీఎస్పీగా విధులు నిర్వహించానని తెలి పారు. బదిలీపై కడప జిల్లా జమ్మలమడుగు డీఎస్పీగా బాధ్యతలు స్వీకరిం చినట్లు పేర్కొన్నారు. అన్ని మండలాల్లో సీఐలు, ఎస్సైలతో నిత్యం అందుబా టులో ఉంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు వి శిష్ట సేవలు అందిస్తానన్నారు. ప్రజలు, యువకులు ఎలాంటి గొడవలకు పాల్ప డకుండా ప్రశాంత వాతావరణం నిర్మించాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఉంచుతామని రౌడీషీటర్లు, గూండాలు ఎలాంటి గొడవలకు పాల్ప డకుండా సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**జమ్మలమడుగు, నవంబరు 14, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు నియోజకవర్గంలోని చిన్నదండ్లూరు గ్రామంలో మండల పరిషత్ స్కూల్లో మేఐహెల్ప్యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండిత్ జవహర్ లాల్నెహ్రూ జయంతిని పురస్కరించుకొని గురువారం నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులతో కేక్ కట్ చేసి బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్రావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి సమాజ నిర్దేశకులని విద్యార్థులు చిన్నతనంలోనే పెద్ద లక్ష్యాన్ని ఏర్పరచుకొని అందుకు అనుగుణంగా కష్టపడాలన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ టౌన్, ప్రెసిడెంట్ సుభహాన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, ఫౌండేషన్ సభ్యులు మరియు కృపా అగ్నీ శారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకట లక్ష్మమ్మ, సుమన్ బాబు, సురేష్, శ్రీరామ్ పాల్గొన్నారు. మా శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్దులకు సహాయం

## పుత్తా రామచంద్రయ్య ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు

సిద్ధవటం, నవంబర్14, ప్రభాతవార్త:



సిద్ధవటం మండలంలోని భాకరాపేట, గాంధీ వీధి, బెటాలియన్ పలు ప్రాంతాల్లో రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం ఆదేశాలతో సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య గురువారం మాట్లాడుతూ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పార్టీ సభ్యత కార్యక్రమంలో స్వచ్ఛందంగా సభ్యత నమోదు కార్యక్రమం తీసుకుంటున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ కార్యకర్తల సంక్షేమ కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేశారన్నారు. సభ్యత నమోదు చేసుకున్నవారికి ఐదు లక్షలు ప్రమాద బీమా అందజేస్తామన్నారు అలాగే మరణించిన వ్యక్తి కుటుంబానికి మట్టి ఖర్చుల కింద పదివేల రూపాయలు అందజేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకుడు పుత్తా బాలయ్య, బిసి నాయకులు శివశంకర్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ వెంకటరమణ నాయుడు, మాజీ వార్డ్ మెంబెర్ పుత్తా ఎల్లయ్య, భాకరాపేట టిడిపి నాయకులు కొత్తమద్ది ఈశ్వరయ్య,శ్రీరామ చలపతి,యాకసిరి నరసింహులు,మండల టిడిపి అధ్యక్షులు పుత్తా సుధీర్ రాయల్,సిద్దవటం టిడిపి యూనిట్ ఇంచార్జి పుత్తా శివానంద రాయల్,తదితర పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.

## భావితరాల భవిష్యత్తును నిర్మించేది నేటి బాలలే



ముద్దనూరు, నవంబర్ 14, ప్రభాతవార్త:

భావితరాల భవిష్యత్తును నిర్మించేది నేటి బాలలే అని ముద్దనూరు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజబాబు అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా గురువారం నాడు పండిత్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసిన అనంతరం మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం విశేష కృషి చేయడంతో పాటు స్వాతంత్రానంతరం మొట్టమొదటి దేశ ప్రధానిగా ప్రపంచంలో గొప్ప దేశంగా భారతదేశము ఎదగడానికి ఆయన కృషి ఎంతో చేశారని అన్నారు. భావితరాల భవిష్యత్తు లక్ష్యంగా భారతదేశంలోని బాలలందరూ కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పిడి మాధవరెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## 108 సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

ముద్దనూరు.నవంబర్14. ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని ఎమ్మార్వో మరియు ఎండిఓ కార్యాలయం నందు గురువారం 108 సిబ్బంది సమస్యలపై పరిష్కరించాలని ఎమ్మార్వో వరద కిషోర్ రెడ్డి మరియు ఎండిఓ ముకుంద రెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగింది 108 సిబ్బంది మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ సూచనల మేరకు ఈనెల 11వ తేదీన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన ఘటన విధితమే. ఈ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 25వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని 108 సిబ్బంది తెలిపారు కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరడమైనది

## తిరుమల శెట్టి మహేష్‌ను సన్మానించిన టీడీపీ నేత అబ్దుల్లా

కడప కార్పొరేషన్, నవంబరు 14 ప్రభాతవార్త:



శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ధర్మకర్త తిరుమలశెట్టి మహేష్ ను టీడీపీ నేత అబ్దుల్లా శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ఆధ్యాత్మికతను పెంపొందించే సాధనంగా ఉమా మహేశ్వర దేవాలయంను నిర్మించిన మహేష్ కృషి అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో దైవిక కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోహన్, శివ కుమార్, గోపాల్, పవన్ పాల్గొన్నారు.

## ప్రారంభమైన కడప జిల్లా గ్రంధాలయ వారోత్సవాలు




కడప కార్పొరేషన్, నవంబరు 14 ప్రభాతవార్త:

స్వాతంత్ర ఉద్యమం ఉదృతం కావడానికి గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడ్డాయని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఇంటర్ మీడియట్ విద్యమండలి విశ్రాంత సంయుక్త కార్యదర్శి ఆలపర్తి పిచ్చయ్య చౌదరి, గ్రంధాలయ కార్యదర్శి సయ్యద్ అమీరుద్దీన్ లు గుర్తుచేశారు. అక్షరం ఆయుధంగా పనిచేసిందని, అక్షరం ప్రాధాన్యత వివరిస్తూ పిల్లలు పఠణా శక్తిని పెంపొందించుకోవాలని తద్వారా జ్ఞాపకశక్తి పెంపొందిస్తుందని, విషయ పరిజ్ఞానం పెరుగుతుందని పిల్లలకు సూచించారు. కడప జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లా ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి జాతీయ జండా ఆవిష్కరించి ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం గ్రంథాలయ ఉద్యమ నాయకులు అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరిహర్వోత్తమరావు, వావిలాల గోపాల కృష్ణ, నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు.

# నేటి బాలలు రేపటి పౌరులు

కడప కార్పొరేషన్, నవంబరు 14 ప్రభాతవార్త:

ఉపాద్యాయులు చెప్పే పాఠాలు ఏకాగ్రతతో శ్రద్ధగా విని చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని హెడ్మాష్టర్ దావూద్, 28వ డివిజన్ టిడిపి నేత బి.అబ్దుల్లా పిల్లలకు చూచించారు. కడప జిల్లా నగర పాలక ప్రాథమికోన్నత పాఠశాల, ఉర్దూ బుచ్చర్ స్ట్రీట్ నందు చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత దేశ మాజీ ప్రధాని నెహ్రూజి చిత్ర పటానికి పుల మాల వేసి నివాళులు అర్పించారు. బి.అబ్దుల్లా, అబూజర్, ప్రధానోపాధ్యాయులు షేక్ దావూద్, ఉపాధ్యాయులు బహుమతులు ప్రధానం చేశారు. పిల్లలకి మిఠాయిలు పంచి, జాతీయ గీతంతో సమావేశాన్ని ముగించడమైనది. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాష్టర్ దావూద్, 28వ డివిజన్ టిడిపి యువ నేత బి. అబ్దుల్లా లు బాలలదినోత్సవం దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అబుజర్ తదితర పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## మండల అభివృద్ధిపై సిబ్బందికి శిక్షణ కార్యక్రమం




ముద్దనూరు,నవంబర్ 14,ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ మరియు మండల పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక మీద ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం మండల ప్రజా పరిషత్ కార్యాలయం సభా భవనములో గురువారం నాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ముకుంద రెడ్డి జడ్పిటిసి బడుగు ఉమాదేవి సమక్షంలో నిర్వహించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా మన జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి వందేమాతరం గీతాలాపన చేశారు. గాంధీజీ కలలుగన్న గ్రామాభివృద్ధి జరగాలంటే ప్రణాళిక రూపొందించుకుని పనులు ప్రారంభించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పాలగిరి వీర రేణుక, వెన్నపూస పుష్పలత, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సమాఖ్య అధ్యక్షులు, ఈఓపీఆర్డీ వీరభద్రుడు, వ్యవసాయాధికారి వెంకట కృష్ణారెడ్డి, మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని ఇరువురికి తీవ్ర గాయాలు

ముద్దనూరు. నవంబర్ 14, ప్రభాతవార్త:



జమ్మలమడుగు ప్రధాన జాతీయ రహదారిలో జగనన్న కాలనీ సమీపంలో గురువారం ప్రమాదవశాత్తు ట్రాక్టరు ద్విచక్ర వాహనం ఢీకొని ఇరువురికి తీవ్ర గాయాలు అయిన ఘటన చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు కొండాపురం మండలం ఓపన్నపేట గ్రామానికి చెందిన సురేందర్ రెడ్డి, బాబు ఇరువురు ద్విచక్ర వాహనంపై జమ్మలమడుగు వైపు వెళుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ను ఢీకొట్టడంతో సురేందర్ రెడ్డి కి కుడి చేయి విరిగి తలకు గాయాలైనట్లు తెలిపారు. హుటాహుటిన స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇవ్వగా ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన ఇరువురిని వాహనంలో జమ్మలమడుగు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు.

## ప్రణాళికాబద్ధంగా పంచాయతీల అభివృద్ధి



గాలివీడు, నవంబర్ 14(ప్రభాతవార్త):

ప్రభుత్వం అందజేయు నిధులతో ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా పంచాయతీల అభివృద్ధికి దోహదపడాలని ఎంపీడీఓ జవహర్‌బాబు పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ సభా భవనంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే నిధులను ప్రభుత్వం నిర్దేశించిన మేరకు ప్రణాళికల ప్రకారం వినియోగించాల్సింది అన్నారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు పంచాయతీల నిధుల వినియోగంపై సమగ్రంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి, పరిపాలన అధికారి జబీర్‌అహమ్మద్, ఈఓపీఆర్‌డీ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, సర్పంచ్ పార్థసారథిరెడ్డి, ఆయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

## ఘనంగా చిల్డ్రన్స్ డే దినోత్సవ వేడుకలు

కడప ఎడ్యుకేషన్ , నవంబర్ 14(ప్రభాతవార్త):




చిల్డ్రన్స్ డే సందర్భంగా పవన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా స్కూల్ కరస్పాండెంట్ లెక్కల జోగిరామిరెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 14 జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజున చిల్డ్రన్స్ డే నిర్వహించడం అంటే పిల్లల పట్ల నెహ్రు గారికి అమితమైన ప్రేమ కలిగి ఉండడమే దీనికి కారణం అని అన్నారు స్వాతంత్రం వచ్చినప్పటినుండి 17 సంవత్సరాలు భారత దేశ ప్రధానమంత్రిగా సేవలందించి భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి ఎంతో దోహదపడినాడని ఆయన అన్నారు పిల్లలు కూడా నెహ్రూ గారిని ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణతో మెలిగి మంచిగా చదువుకొని ఉన్నత పౌరులుగా దేశం గర్వపడే విధంగా ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు నెహ్రూ గారి వేషధారణలో మరియు పిల్లల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి ఈ కార్యక్రమంలో పిల్లలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిసిరోడ్ల నిర్మాణాల పరిశీలన

కురబలకోట, నవంబర్ 14 ప్రభాతవార్త :



సిసిరోడ్డు నిర్మాణలను పరిశీలిస్తున్న దృశ్యం

ఉపాధిహామీ పథకం కింద కురబలకోట మండలంలో జరుగుతున్న సిసిరోడ్ల నిర్మాణాల పనులను గురువారం అధికారులు పరిశీలించారు. ఈజీఎస్ కింద మండలానికి 15 పనులకు రూ.67లక్షలు మంజూరు అయినట్లు ఈజిఎస్ ఏపిఓ వెంకటేష్ తెలిపారు. ఈ నిధులతో గ్రామాల్లో జరుగుతున్న పనులను పిఆర్ డిఈ మునిరాజ కుమార్, ఎంపిడిఓ గంగయ్య, ఏపిడి మధుబాబు, ఏపిఓ వెంకటేష్, ఇంజనీర్ మదన్‌మోహన్‌రెడ్డిలు పరిశీలించారు. పనుల్లో నాణ్యత ఉండేలా చూడాలని పిఆర్‌డిఈ ఆదేశించారు.

## 71 వ అఖిల భారత సహకార వారోత్సవాల ప్రారంభం

సుండుపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త:




71 వ అఖిలభారత సహకార వారోత్సవాలు నవంబర్ 14 నుండి 20 వరకు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సహకార సంఘం నందు సహకార పతాకాన్ని ఎగురవేసారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిసిసి బ్యాంక్ మేనేజర్ ముంతాజ్ మాట్లాడుతూ వికసిక్ భారత్ కార్యక్రమంలో సహకార సం ఘాల పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. నవంబర్ 14 న సహకార మంత్రిత్వ శా ఖ యొక్క కొత్త కార్యక్రమాల ద్వారా ఉద్యమమును బలోపేతం చేయు కార్య క్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మసముద్రం ఎఫ్ఎస్‌సిఎస్/సిఇఒ రెడ్డిబాబు, సూపర్వైజర్ మస్తాన్, లక్ష్మి నారాయణ, జమాల్, జశ్వంత్, కలీం, రాజు, సిద్దయ్య, సంఘసిబ్బంది, ఖాతాదారులు, రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ కుల గణాంకాల సేకరణకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి

ముద్దనూరు, నవంబర్ 14,ప్రభాతవార్త:




ముద్దనూరు మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ దండు వీరయ్య మాదిగ గురువారం మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని దశాబ్ద కాలంగా రాజ్యాంగపరమైన ఎస్సీ రిజర్వేషన్లు మాదిగ ఉపకులాలకు న్యాయం జరగకపోగా కోట్ల విజయభాస్కర్ రెడ్డి ప్రభుత్వంలో సదా లక్ష్మమ్మ, ఎన్. వెంకటస్వామి, మంద జగన్నాథం లాంటి పెద్దలు అరుంధతి మహాసభ నిర్వహించడంతో 1994లో ప్రకాశం జిల్లా ఇదుముడి గ్రామంలో దండోరా ఉద్యమం ప్రారంభమైనది. అలాగే ప్రస్తుతం నవంబర్ 11 నుంచి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీకి ఆమోదం తెలపాలని కోరుతూ గతంలో రామచంద్ర రాజ్ కమిషన్ ఎస్సీలోని 59 ఉపకులాలను ఏబిసిడిలుగా వర్గీకరించి కులాల వారిగా రిజర్వేషన్ల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో డప్పు చర్మకారుల రాష్ట్ర కన్వీనర్ కరిలింగ గాండ్ల నాగభూషణం మాదిగ, మంత్రాల పవన్ కుమార్, మూసల ఓబులేసు మరియు మండల కేంద్రంలోని ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు, డప్పు చర్మకారులు, మహిళలు పాల్గొన్నారు.

## డిప్యూటి స్పీకర్‌ను కలిసిన మదనపల్లె ఎమ్మెల్యే

మదనపల్లె, నవంబర్ 14 ప్రభాతవార్త :



డిప్యూటీ స్పీకర్ రఘురామక్రిష్ణమరాజును గురువారం అసెంబ్లీలో మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు కరచాలనం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అసెంబ్లీలో మదనపల్లె నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసమస్యలపై డిప్యూటి స్పీకర్ దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. డిప్యూటీ స్పీకర్‌గా రఘురామక్రిష్ణమరాజు ఎంపికపై అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యేపై నిరాదరణ, ఆరోపణలు తగదు

నిమ్మనపల్లె, నవంబర్ 14 ప్రభాతవార్త :



మాట్లాడతన్న దృశ్యం

మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషాపై నిరాదరణ, ఆరోపణలు తగదని రాజంపేట పార్లమెంటరీ మీడియాకోఆర్డినేటర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బి.రాజన్న నేడొక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. శాసనసభ్యునిగా షాజహాన్‌బాషా ఎన్నికైనప్పటి నుంచి రాత్రింబవళ్ళు తేడా లేకుండా నియోజకవర్గ ప్రజలకు విస్తృత స్థాయిలో పనులు చేస్తుంటే ఓర్వలేక ఇలాంటి నిరాదరణ ఆరోపణలు తగదని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఆసుపత్రి ఛైర్మెన్ శ్రీపతి, సర్పంచ్‌లు మల్లప్ప, రెడ్డప్ప, నాయకులు ఖాసీం, శ్రీనివాసులురెడ్డి, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## శివపార్వతుల కళ్యాణోత్సవంకు తరలిరండి

నిమ్మనపల్లె, నవంబర్ 14 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలంలోని తవళం అటవీప్రాంతంలో గల శివాలయంలో శుక్రవారం కార్తీకపౌర్ణమి సందర్భంగా మహిళలు వేలసంఖ్యలో దీపాలు వెలిగించడంతో పాటు రాత్రి శివపార్వతులు కళ్యాణోత్సవం జరగనున్నట్లు దేవాలయ తాత్కాలిక ఛైర్మెన్ మేసా రామక్రిష్ణ తెలిపారు. భక్తాదులకు అన్నదానం నిర్వహించనున్నట్లు ధర్మకర్త సిఎం రెడ్డప్పరెడ్డి తెలిపారు.

## విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులదే

కురబలకోట, నవంబర్ 14 ప్రభాతవార్త :




నెహ్రు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

విద్యార్థుల భవిష్యత్తుకు స్ఫూర్తినిచ్చేవిధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని జీవిఐసి సంస్థల అధినేత ఎన్వి.రమణారెడ్డి అన్నారు. గురువారం గోల్డన్‌వ్యాలీ సిబిఎస్ఈ మోడల్‌హైస్కూల్ లో నెహ్రు జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని నిర్వహించారు.నెహ్రు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేటి బాలలే రేపటి పౌరులని డైరెక్టర్ ఎన్‌పి.రావు అన్నారు. పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధంగా విద్యతో పాటు కళలు, క్రీడలు, సాంస్కతిక కార్యక్రమాలపైన కూడా నేర్పించాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు వివిధ అటల పోటీలను నిర్వహించి బహుమతులను పంపిణీ చేశారు. విద్యార్థులచే సాంస్కృతికకార్యక్రమాలు నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ కెవి.రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పఠనాశక్తిని పెంచుకోవాలి

కురబలకోట, నవంబర్ 14 ప్రభాతవార్త :



గ్రంధాలయ వారోత్సవాలను ప్రారంభిస్తున్న దృశ్యం

విద్యార్థులు పఠనాశక్తిని పెంచుకోవాలని కురబలకోట ఎంఈఓ ద్వారకనాథ్ అన్నారు. 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక గ్రంధాలయంలో ప్రారంభించారు. నెహ్రు చిత్రపటాన్ని ఏర్పాటుచేసి నివాళులర్పించారు. విద్యార్థులు గ్రంధాలయాలకు విచ్చేసి పఠనాశక్తిని పెంచుకునేలా పత్రికలు, నవలలు, వివిద రచనలను చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారి చంద్రశేఖర్‌నాయక్, హెచ్‌ఎం పద్మావతమ్మ, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## విశ్వంలో ప్రాంగణ ఎంపికల్లో 15మంది ఎంపిక

కురబలకోట, నవంబర్ 14 ప్రభాతవార్త :



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

అంగళ్ళుకు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్‌కళాశాలలో గురువారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. బెంగుళూరుకు చెందిన ఏడుస్టేషన్ కంపెనీ నిర్వహించిన ఈ ఎంపికల్లో బిటెక్ ఎంబిఏ చివరి సంవత్సరం విద్యార్థులు 78మంది విద్యార్థులు పాల్గొనగా 15మంది విద్యార్థులు ప్రతిభ కనపరచడంతో ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్లేస్‌మెంటు ఆఫీసర్ కేదార్‌గౌరవ్ తెలిపారు. వారికి ఏడాదికి గరిష్టంగా ఒకొక్కరికి రూ.4లక్షల నుంచి ఆరులక్షల వరకు వేతనం మంజూరు అవుతుందని ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులను విశ్వం కళాశాల ఛైర్మెన్ ఎం.ప్రభాకర్‌రెడ్డి అభినందించారు.

## సోషల్ రెస్పాన్సిబుల్ క్లబ్ దాతృత్వం

కురబలకోట, నవంబర్ 14 ప్రభాతవార్త :



వస్తువులు అందజేస్తున్న దృశ్యం

మిట్స్ కళాశాలకుచెందిన సోషల్ రస్పాన్సి బుల్ ఆధ్వర్యంలో కదిరిలోని సేవా భారతి అనాథ శరాణాలయంకు వివిధ పరికరాలు అందజేసినట్లు క్లబ్ కోఆర్డినేటర్ షాహిద్‌అహ్మద్ తెలిపారు. అక్కడ అనాథ పిల్లలకు మిట్స్‌కళాశాలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు రూ.25వేలు సేకరించి అనాథశ్రమంకు కవాల్సిన సామాగ్రిని సమకూర్చారు. అనంతరం పిల్లలకు బోజన వసతిని కల్పించారు. ఈకార్యక్రమంలో క్లబ్ నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్లో బాలల దినోత్సవం

మైదుకూరు, నవంబర్ 14, ప్రభాతవార్త:



స్వతంత్ర భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 134 వ జయంతిని పురస్కరించుకుని మైదుకూరు లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో గురువారం బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోశెట్టి రామమోహన్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి దిశగా ప్రణాళికలు రూపొందించాలి

చిట్వేలి, నవంబర్ 14,ప్రభాతవార్త:



అవసరాలను గుర్తించి ఉన్న వనరులతో గ్రామాలను అభివృద్ధి పరిచే దిశగా ప్రణాళికలను రూపొందించాలని ఎంపీడీవో మోహన్ అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక(జిపిడిపి)ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సర అభివృద్ధి ప్రణాళికను నిబంధనలు మేరకు రూపొందించాలని సూచించారు. పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో మిగిలిన స్థానిక ప్రజా ప్రతినిధులు సూచనలు సలహాలు పాటిస్తూ ఈ ప్రణాళిక ఉండాలన్నారు. త్రాగునీరు, పారిశుద్ధం,వీధి దీపాలు వంటి మౌలిక వసతులకు ప్రాదాన్యత ఇవ్వాలన్నారు. అధికారులు గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులతో గ్రామాలలో పర్యటించి ప్రజల నుంచి సమస్యలను స్వీకరించాలన్నారు. వాటిని క్రోడీకరించి ప్రాధాన్యత గల పనులకు ఉన్న బడ్జెట్ మేరకు ప్రణాళిక రచించాలని ఎంపీడీవో మోహన్ సూచించారు. కార్యక్రమంలో ఈవోపి ఆర్ డి శివకుమార్, ఐసిడిఎస్, ఉపాధి, వెలుగు, పలు శాఖల అధికారులు ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులపై సర్వే ప్రక్రియను ఆకస్మిక తనిఖీ

ముద్దనూరు, నవంబర్ 14,ప్రభాతవార్త:



ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని కొత్తపల్లి, పెనికలపాడు,కె. తిమ్మాపురం సచివాలయాల పరిధిలో అంటువ్యాధులపై, బి పి, షుగర్, క్యాన్సర్, థైరాయిడ్ లాంటి వ్యాధులపై నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమాన్ని ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులు కరిష్మా, శ్రీకాంత్ ఆదేశాలమేరకు ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి గురువారం నాడు ఆకస్మిక తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజుకు 5ఇల్లు మాత్రమే సర్వే చేయాలని, వారానికి 5రోజులు ఈకార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి సమాచారం సేకరించాలని సర్వేలో పరీక్ష చేయడానికి అన్ని పరికరాలు సిద్ధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. 18సంవత్సరాలకు పైబడిన వారిని మాత్రమే పరీక్ష చేయాలని స్క్రీనింగ్‌లో బయట పడిన వ్యాధులను అప్డేట్ చేసి వైద్యాధికారుల దృష్టికి తీసుకొని రావాలని వైద్య సిబ్బందికి వివరించారు. స్త్రీలకు పరీక్ష చేసేటప్పుడు ప్రైవసి పాటించాలని జిల్లా అధికారుల పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏయన్‌యంలు పద్మావతి, సునీత, సి హెచ్ ఓ భారతి ఆశా కార్యకర్త రాజమ్మ, అంగన్వాడీ టీచర్ హైమావతి, కొత్త పల్లి, తిమ్మాపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పిల్లలు గ్రంథాలయాల ఆవశ్యకతపై అవగాహన కలిగి ఉండాలి

ముద్దనూరు, నవంబర్ 14,ప్రభాతవార్త:



ముద్దనూరు పట్టణంలోని గ్రంథాలయంలో గురువారం నాడు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, గ్రంథాలయ నిర్వాహకులు రాజశేఖర్ ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బాలల దినోత్సవం, నెహ్రు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ నేటి తరం పిల్లలు గ్రంథాలయల ఆవశ్యకతను తెలుసుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవరెడ్డి, యోగ మాస్టర్ రాము, పద్మనాభ రెడ్డి, గ్రంథాలయ పాఠకులు, పిల్లలు పాల్గొన్నారు

## పండిట్ చాచా నెహ్రూ చిత్రపటానికి నివాళులు

మైదుకూరు, నవంబర్ 14, ప్రభాతవార్త:



మైదుకూరు పట్టణ గ్రంథాలయంలో బాలల దినోత్సవ సందర్భంగా పండిట్ చాచా నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ మోహన్, మైదుకూరు గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామమోహన్ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ గారికి చిన్నపిల్లలు, గులాబీలు ఇష్టమని భారతదేశానికి నెహ్రూ, వారి కుటుంబం స్వాతంత్రము సాధించేందుకు కృషి చేశారని, స్వాతంత్రము తర్వాత మొదటి భారత దేశ ప్రధానిగా పనిచేస్తూ భారత దేశఅభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మనెయ్య, సూర్య నారాయణ రెడ్డి, శ్రీనివాసులు, ప్రభాకర్, పట్టణ, గ్రామ, ప్రజలు మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తనాలు రైతులకు పంపిణీ

మైదుకూరు, నవంబర్ 14, ప్రభాతవార్త:



కడప జిల్లా మైదుకూరు మండలం కృషి విజ్ఞాన కేంద్రం నందు సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శనలో భాగంగా నూనె గింజలలో వేరుశనగ రకాలు నిత్య హరిత మరియు విశిష్ట విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా కె వి కె అధిపతి సీనియర్ శాస్త్రవేత్త బాలకృష్ణ మాట్లాడుతూ వేరుశనగ పంటపై శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేరుశనగ పంటలో విత్తన శుద్ధి ప్రాముఖ్యత, విత్తన మోతాదు, విత్తే దూరం, సమగ్ర పోషణ యాజమాన్యం, కలుపు యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు. విత్తన శుద్ధి చేసుకోవడం వల్ల ఒక నెలరోజుల వరకు పురుగు మరియు తెగుళ్ల నుండి కాపాడుకోవచ్చని తెలియజేశారు. డాక్టర్ శ్రీ విద్యా రాణి వేరుశనగలు చేపట్టే సమగ్ర పురుగు మరియు తెగుళ్ల యాజమాన్యం గురించి వివరించారు. వేరుశనగ విత్తనాలను జిల్లాలోని దువ్వూరు,కమలాపురం, జమ్మలమడుగు, పులివెందుల మరియు మైదుకూరు మండలాల లోని 64 మంది రైతులకు వేరుశనగ విత్తనాలను ఒక ఎకరాకు అందివ్వడం జరిగింది. అలాగే కలుపు మందు పెండి మెథాలిన్ కూడా రైతులకు అందించారు. పంట కాల వ్యవధిలో క్షేత్ర ప్రదర్శనలు చేసి తగు సూచనలను రైతులకు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వ్యక్తిపై కత్తితో దాడి

మదనపల్లి క్రైమ్, నవంబర్ 14 ప్రభాతవార్త.

మద్యం మత్తులో ఓ వ్యక్తిపై కత్తితో దాడి చేసిన సంఘటన గురువారం బి కొత్తకోట మండలంలో చోటు చేసుకుంది. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బి.కొత్తకోట మండలంలో గోళ్లతోపులో ఉండే టేకుమంద వీరస్వామి (50)పై అదే ఊరిలో ఉండే భగవాన్(22) మద్యం మత్తులో కత్తితో దాడి చేసి హత్యాయత్నంకు పాల్పడ్డాడు. వీపుపై పొడవడంతో వీరస్వామి గట్టిగా కేకలు వేశాడు. అతని కేకలకు స్పందించిన గ్రామస్తులు 108కు ఫోన్ చేయగా వారు క్షతగాత్రుని చికిత్స కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బి కొత్తకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

